# అధ్యాపకులు అవగాహన పెంచుకోవాలి

కరీంనగర్ రూరల్, న్యూస్‌లైన్ : సాంకేతిక రంగంలో వస్తున్న మార్పులపై అధ్యాపకులు ఎప్పటికప్పుడు అవగాహన పెంచుకోవాలని కొండగట్టు జేఎన్‌టీయూ ఈసీఈ విభాగం అధిపతి బి. ప్రభాకర్ సూచించారు. బొమ్మకల్ బైపాస్‌లోని ట్రినిటి ఇంజినీరింగ్ కాలేజీలో ఈసీఈ, సీర్ అకాడమీ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన అధ్యాపక అభివృద్ధి కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఇలాంటి కార్యక్రమాల ద్వారా అధ్యాపకుల్లో నైపుణ్యం పెరుగుతుందని అభిప్రాయపడ్డారు. కార్యక్రమంలో ట్రినిటి విద్యాసంస్థల చైర్మన్ దాసరి మనోహర్‌రెడ్డి, ప్రిన్స్‌పల్ రాజారావు, ఏవో రాధాకృష్ణ, సీర్ అకాడమీ ప్రతినిధులు వంశీచక్రధర్, పరమేశ్వర్‌రావు, వివిధ ఇంజినీరింగ్ కాలేజీల అధ్యాపకులు పాల్గొన్నారు.